quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

## విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476

www.quicktodaynews.com క్విక్ టుడే తెలుగు దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 263 | మంగళవారం 18 జూన్ 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

# ఘోర రైలు ప్రమాదం



## బెంగాల్‌లో ఆగివున్న రైలును ఢీకొన్న గూడ్స్

### కాంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్‌కు తీవ్ర ప్రమాదం

### మూడు బోగీలు ధ్వంసం..15మంది మృతి

### సహాయక చర్యలకు ఆదేశించిన సిఎం మమతా, కేంద్రమంత్రి వైష్ణవి అశ్విన్

**కోల్‌కతా,జూన్17 :** పశ్చిమ బెంగాల్లోని రంగపనీర్ స్టేషన్ సమీపంలో సోమవారం ఉదయం ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. ఆగి ఉన్న కాంచనజంగా ఎక్స్‌ప్రెస్ రైలును వెనుక నుంచి వేగంగా వచ్చిన గూడ్స్ రైలు ఢీకొట్టింది. దీంతో కాంచనజంగా ఎక్స్‌ప్రెస్ రైలు వెనుక మూడు బోగీలు తీవ్రంగా దెబ్బ తిన్నాయి. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు 15 మంది ప్రయాణికులు మృతి చెందగా, 60 మంది గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. అసోంలోని సిల్చార్ నుంచి కోల్‌కతాలోని సీల్దాకు వెళ్తున్న కాంచనజంగా ఎక్స్‌ప్రెస్ సిలిగురి దాటిన తర్వాత రంగ్‌పనీర్ స్టేషన్ సమీపంలో ప్రమాదానికి గురైందని చెబుతున్నారు. ఈ ప్రమాదంలో రైలు వెనుక భాగంలో ఉన్న మూడు బోగీలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ ప్రమాదంలో రెండు ప్రయాణీకుల బోగీలు, ఒక పార్శిల్ బోగీ దెబ్బతిన్నట్లు రైల్వేశాఖ నుంచి సమాచారం అందింది. ఈ ఘటనలో మరికొంత మంది గాయపడగా, క్షతగాత్రులను ఆసుపత్రులకు తీసుకెళ్లారు. రెస్క్యూ టీమ్‌లు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించాయి. ఈ ప్రమాదం నేపథ్యంలో ఆ ప్రాంతంలో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ ఘటనపై సమాచారం తెలుసుకున్న పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించి చీ వేదికగా ఓ పోస్ట్ చేశారు. డార్జిలింగ్ జిల్లాలోని ఫన్సిదేవా ప్రాంతంలో జరిగిన విషాద రైలు ప్రమాదం గురించి తెలుసుకుని షాక్ అయ్యానని తెలిపారు. కాంచనజంగా ఎక్స్‌ప్రెస్‌ను గూడ్స్ రైలు ఢీకొట్టింది. ఈ నేపథ్యంలో వైద్యులు, అంబులెన్స్‌లు, విపత్తు బృందాలు రెస్క్యూ, రికవరీ, వైద్య సహాయం కోసం స్థలానికి చేరుకున్నాయని, యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతున్నారని వెల్లడించారు. వైద్యులు, అంబులెన్స్‌లు, విపత్తు బృందాలు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని యుద్ధప్రాతిపదికన సహాయ చర్యలు ప్రారంభించినట్లు ఎక్స్ వేదికగా తెలిపారు. కాంచన్‌జంగా ఉన్న అదే ట్రాక్‌పై వెనుకనుంచి వచ్చిన ఓ గూడ్స్ రైలు బలంగా ఢీ కొట్టింది. దీంతో కాంచన్‌జంగా రైలుకు చెందిన ఓ బోగీ గాల్లోకి లేచింది. ప్రమాద తీవ్రతకు గూడ్స్ రైలు బోగీలు చెల్లాచెదురుగా పడిపోయాయి. ఎక్స్‌ప్రెస్ రైలు బోగీలు సైతం పట్టాలు తప్పాయి. ఘటనాస్థలి వద్ద చెల్లాచెదురుగా పడి ఉన్న రైలు బోగీలు చూస్తే ప్రమాద తీవ్రత ఎంత ఎక్కువగా ఉందో తెలుస్తోంది . ఈ ఘటనలో మృతుల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని స్థానిక అధికారులు భావిస్తున్నారు.రెండు రైళ్లు ఢీ కొట్టడంతో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ రూట్‌లో వెళ్లే పలు రైళ్లను అధికారులు దారి మళ్లించారు. మరికొన్నింటిని రద్దు చేశారు. మరోవైపు ఈ ఘటనపై రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పందించారు. ఎన్‌ఎఫ్ఆర్ జోన్‌లో దురదృష్టకర ప్రమాదం జరిగిందన్నారు. యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు చెప్పారు. రైల్వే, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు.

### రైలు ప్రమాద ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

7

**మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటన**

**మృతుల కుటుంబాలకు 10లక్షల చొప్పున సాయం ప్రకటన**

## ప్రశాంతంగా బక్రీద్ ప్రార్థనలు

**భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు**

**పలుచోట్ల గోవులను అడ్డుకున్న హిందూసంఘాలు**

**పాతబస్తీలో గోవులను కొనుగోలు చేసిన నేతలు**



**హైదరాబాద్, జూన్17 (క్విక్ టుడే) :** బక్రీద్ పండుగ ప్రార్థనలు ప్రశాంతంగా ముగిసాయి. ఉదయం నుంచే పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోలేదు. ముస్లింలు పరస్పరం శుభాకాంక్షలు తెలిపారు. పలువురు నేతలు ముస్లింతకు అభినందనలు తెలిపారు. కొన్ని రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో వివాదాస్పద ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. బక్రీద్ సందర్భంగా గోవధ జరగకుండా చూడాలని ఒక వర్గం అరాటపడుతుంటే, గోవధ జరుపుతామని మరో వర్గం చర్యలకు పాల్పడుతుంది. ఈ ఇతరుణంలో పోలీసులు అనేక ప్రాంతాల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. గోవుల తరలింపుకు సంబంధించి తెలంగాణ హైకోర్టు సైతం పోలీసు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఎక్కడా గోవుల తరలింపు జరగకుండా అడ్డుకోవాల్సిందిగా పోలీసులకు చెప్పింది. బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ వేసిన పిటీషన్‌పై విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. పోలీసులు ఎన్ని చెక్ పోస్టులు పెట్టినా.. కొన్నిచోట్ల గోవులను అక్రమంగా తరలించి గోవధ జరిపేందుకు నిర్ణయించినట్లు సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి పరిణామాలు జరిగిన ప్రతి చోట ఘర్షణలు తలెత్తాయి. మెదక్ లాంటి ప్రాంతాల్లో ఇప్పటికీ ఇంకా ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. హైదరాబాదులో కూడా చాలా మిగతా 2లో..

## భారీగా ఐపీఎస్‌ల బదిలీలు

### హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీగా రాహుల్ హెగ్డే



**హైదరాబాద్,జూన్17 (క్విక్ టుడే):** తెలంగాణలో రెండు రోజుల కిందట భారీగా ఐఏఎస్ ల బదిలీ జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా భారీగా ఐపీఎస్‌ల బదిలీలు చేపట్టింది. పలు జిల్లాల ఎస్పీలు సహా ఏకంగా 28 మంది ఐపీఎస్‌లను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు సోమవారం రాత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేసారు. హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీగా రాహుల్ హెగ్డే, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా రుత్‌రాజ్, సీఐడీ ఎస్పీగా విశ్వజిత్ కంపాటి, జోగులాంబ గద్వాల ఎస్పీగా టి. శ్రీనివాసరావు, సూర్యాపేట ఎస్పీగా సన్‌ప్రీత్‌సింగ్, జగిత్యాల ఎస్పీగా అశోక్ కుమార్, మహబూబ్ నగర్ ఎస్పీగా జానకీ ధరావత్, మంచిర్యాల డీసీపీగా భాస్కర్, బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ నియమితులయ్యారు. హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీ సుబ్బారాయుడును డీజీపీ ఆఫీసుకు అటాచ్ చేశారు.

## వయనాడ్ నుంచి ప్రియాంక

**ఎంపీ స్థానాన్ని వదులుకున్న రాహుల్**

**ఖర్గే నివాసంలో జరిగిన భేటీలో చర్చ**

**రాయబరేలి నుంచి ఎంపిగా కొనసాగాలని నిర్ణయం**

**తొలిసారి ప్రియాంక పోటీకి కాంగ్రెస్ గ్రీన్ సిగ్నల్**



**న్యూఢిల్లీ, జూన్17 :** వయనాడ్, రాయబరేలి లోక్‌సభ స్థానాల్లో గెలిచిన కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ కీలక నిర్ణయం తీసుకున్నారు. రెండు నియోజకవర్గాల్లో ఒక సీటును వదులుకోవాల్సి రావడంతో తమ కుటుంబానికి అండగా ఉన్న రాయబరేలిని రాహుల్ ఎంచుకున్నారు. వయనాడ్ సీటును వదులుకున్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నివాసంలో సోమవారం సాయంత్రం జరిగిన సమావేశంలో ఈ కీల నిర్ణయం తీసుకున్నారు. వయనాడ్ నియోజకవర్గాన్ని రాహుల్ ఖాళీ చేయడంతో అక్కడ జరిగే ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా రాహుల్ సోదరి ప్రియాంక గాంధీ వాద్రా ని పోటీలోకి దింపాలని కూడా పార్టీ అగ్రనేతలు నిర్ణయం తీసుకున్నారు. దీంతో ప్రియాంక గాంధీ ఎన్నికల రాజకీయాల్లోకి అడుగుపెట్టడం ఇదే మొదటిసారి కానుంది. ఖర్గే నివాసంలో జరిగిన సమావేశంలో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్ పాల్గొన్నారు. రాహుల్ గాంధీ 2019 ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్‌లోని అమేథీతో పాటు కేరళలోని వయనాడ్‌లో పోటీ చేయగా, అమేథీలో ఓటమిని చవిచూశారు. అయితే, వయనాడ్ నుంచి ఘనవిజయం సాధించారు. రాయబరేలి నుంచి వరుసగా ఎన్నికవుతూ వస్తున్న సోనియాగాంధీ 2024 లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి దూరమవుతున్నట్టు ప్రకటించారు. అనంతరం ఆమె రాజ్యసభకు ఎన్నికయ్యారు. దీంతో అటు వయనాడ్‌తో పాటు ఇటు రాయబరేలి నుంచి కూడా వ్యూహాత్మకంగా రాహుల్‌ను మిగతా 2లో..



## రాజ్యసభలో బీఆర్ఎస్ నేతగా కేఆర్ సురేశ్ రెడ్డి

**హైదరాబాద్, జూన్17(క్విక్ టుడే) :** రాజ్యసభలో బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్‌గా రాజ్యసభ సభ్యుడు, సీనియర్ నేత కేఆర్ సురేశ్‌రెడ్డిని ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు నియమించారు. ప్రస్తుతం ఫ్లోర్‌లీడర్‌గా కే కేశవరావు కొనసాగుతుండగా.. ఆయన స్థానంలో కేఆర్ సురేశ్‌రెడ్డిని నియమిస్తున్నట్లు కేసీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు రాజ్యసభ, లోక్‌సభ సెక్రెటరీ జనరల్స్‌కు పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌కు విడివిడిగా లేఖ రాశారు. మొన్నటి వరకు ఫ్లోర్ లీడర్‌గా కొనసాగిన కే కేశవరావు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. దీంతో కొత్త నేతను కెసిఆర్ ఎంపిక చేశారు. లోక్‌సభలో బిఆర్ఎస్‌కు ప్రాతినిధ్యం లేకుండా పోయింది. మొన్నటి ఎన్నికల్లో ఒక్కటంటే ఒక్క సీటు కూడా దక్కలేదు. దీంతో తొలిసారి బిఆర్ఎస్ లోక్‌సభలో ప్రాతినిధ్యం కోల్పోయింది.

## రైతు రుణమాఫీ కటాఫ్ డేట్‌గా 2023 డిసెంబర్ 9 ?

**హైదరాబాద్, జూన్17 (క్విక్ టుడే):** రైతు రుణమాఫీపై కృతనిశ్చయంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు అవసరమైన ప్రణాళికలను వేగంగా రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే నిధుల సమీకరణకు చర్యలు ప్రారంభించగా.. తాజాగా కటాఫ్ చర్యలపైన ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9వ తేదీ వరకు రుణాలు తీసుకున్న రైతులకు రూ. 2 లక్షల చొప్పున మాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు విశ్వాసనీయంగా తెలిసింది. ఈ కటాఫ్ చర్య ప్రకారం రుణమాఫీకి దాదాపు రూ. 35వేల కోట్ల మేర నిధులు అవసరమవుతాయని కూడా అంచనాకు వచ్చినట్లు సమాచారం.






## పార్టీ మారుతున్నానంటూ దుష్ప్రచారం ఆపండి

**మీ వ్యూస్ కోసం ఇంతగా అబద్దాలా: హరీష్ రావు**

6

## జమ్ముకశ్మీర్ బీజేపీ ఇన్‌చార్జిగా కిషన్‌రెడ్డి



6

## నేడు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధుల విడుదల



6

## పార్టీ మారుతున్నానంటూ దుష్ప్రచారం ఆపండి

### మీ వ్యూస్ కోసం ఇంతగా అబద్దాలా: హరీష్ రావు

**హైదరాబాద్, జూన్17 (క్విక్ టుడే):** తాను పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తలపై మాజీ మంత్రి హరీశ్ రావు స్పందించారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడిన ఆయన.. సంచనాల కోసం తనపై మీడియా, సోషల్ మీడియాలో, యూట్యూబ్ ఛానల్ లో ఏవేవో ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ లోకి, బీజేపీలోకి వెళ్తున్నానని ఏదేదో ప్రచారం చేస్తున్నారు.. దయచేసి ఇలాంటి తంబ్ నెయిల్ పెట్టి మీ లైక్స్ , వ్యూస్ కోసం నాయకుడి క్రెడిబిలిటి దెబ్బతీయొద్దని సూచించారు. ఏదైనా ఉంటే తనను అడిగి రాయాలని సూచించారు. ఇలాంటివి మానుకోకపోతే వారిపై లీగల్ గా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. నిరుద్యోగ యువతి, యువకులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో యువత ఆందోళన చెందుతున్నారన్నారు. ఎన్నికల టైమ్ లో ఇచ్చిన హామీ ప్రకారం ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నిం చారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గ్రూప్స్ పోస్టులు పెంచాలని అడిగిన కాంగ్రెస్ .. ఇప్పుడు ప్రభుత్వంలో ఉండి ఎందుకు స్పందిం చడం లేదని హరీష్ రావు ప్రశ్నించారు. ప్రధాన ప్రతిపక్షంగా ప్రభుత్వాన్ని నిలదీ యాలని అభ్యర్థులు తమ వద్దకు వచ్చి కోరారని అన్నారు. గ్రూప్స్ పరీక్షలకు మధ్య వ్యవధి ఉండాలని

## రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనకు పటిష్ఠ చర్యలు

### నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య

**హైదరాబాద్, జూన్17 (క్విక్ టుడే):** ఇటీవల డ్రగ్స్ తీసుకున్న మహిళలో మార్పు కనిపించిందని తెలంగాణ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య తెలిపారు. కొన్ని నెలల కిందట డ్రగ్స్ తీసుకున్న మహిళకు పరీక్షల్లో పాజిటివ్ వచ్చిందని, తాజాగా నిర్వహించిన టెస్టుల్లో ఆమెకు నెగిటివ్ వచ్చిందని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనకు పటిష్ఠ చర్యలు చేపడుతున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. ముఖ్యంగా స్కూల్స్, కాలేజీల్లో మత్తుపదార్థాల నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. పాఠశాలలు, కళాశాలలు పునఃప్రారంభం అయిన నేపథ్యంలో యాజమాన్యాలకు టీజీ న్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య పలు సూచనలు చేశారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా డ్రగ్స్ నిర్మూలనకు యాజమాన్యాలు సహకరించాలని సందీప్ శాండిల్య కోరారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల స్కూల్ బ్యాగులను 100శాతం తనిఖీ చేయాల్సిందే అని ఆయన స్పష్టం చేశారు. బ్యాగుల్లో ఈ-సిగరెట్స్, గంజాయి, లిక్కర్ బాటిళ్లు ఉంటున్నాయని, అందుకే తప్పని సరిగా రోజూ వారి బ్యాగులు తనిఖీ చేయాలన్నారు. విద్యాసంస్థల్లో కొంతమంది సీనియర్లు జూనియర్లను డ్రగ్స్ కోసం ఉపయోగించుకుంటున్నారని, దీనిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. యాంటి డ్రగ్ కమిటీలు పోలీసులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించారు. పాఠశాల యాజమాన్యాలు ఒక రిటైర్డ్ పోలీస్‌ను రిక్రూట్ చేసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర యువత భవిష్యత్తు దృష్ట్యా డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## వయనాడ్ నుంచి ప్రియాంక

మొదటి పేజీ తరువాయి..

కాంగ్రెస్ పార్టీ బరిలోకి దింపింది. అందుకు తగ్గట్టే ఈ రెండు నియోజకవర్గాల్లోనూ రాహుల్ భారీ మెజారిటీతో గెలుపొందారు. అయితే, రెండు నియోజకవర్గాల్లో ఏదో ఒక నియోజకవర్గాన్ని వదులుకోవాల్సి రావడంతో కాంగ్రెస్ సోమవారంనాడు మరోసారి వ్యూహాత్మకంగా వ్యవహరించింది. వయనాడ్ సీటును రాహుల్ వదులుకోవడం ద్వారా అక్కడ జరిగే ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీని రంగంలోకి దించాలని, ప్రియాంకను తిరిగి గెలిపించడం ద్వారా రెండు సీట్లు తమకు చాలా కీలకమనే సంకేతాలు పంపాలని కాంగ్రెస్ నిర్ణయించుకుంది. రాయబరేలి సీటును రాహుల్ గాంధీ ఉంచుకోవాలని, వయనాడ్‌లో ప్రియాంక గాంధీని పోటీలోకి దింపాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకున్నట్టు సమావేశానంతరం మీడియాతో మాట్లాడుతూ కేసీ వేణుగోపాల్ తెలిపారు. పార్టీ నిర్ణయంతో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉన్నారని చెప్పారు. కేరళ ప్రజలకు ప్రియాంక అంటే చాలా ఇష్టమని, భారీ మెజారిటీతో ఆమె గెలుస్తారని అన్నారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.. ఈ సార్వత్రిక ఎన్నికల్లో రెండు చోట్లా పోటీ చేసి విజయం సాధించిన విషయం తెలిసిందే. వయనాడ్, రాయ్‌బరేలీ నుంచి ఆయన గెలుపొందారు. వీటిలో ఏ స్థానాన్ని వదులుకుంటారని సర్వత్రా ఆసక్తి నెలకొంది. తాజాగా దీనిపై రాహుల్ నిర్ణయం తీసుకున్నారు. వయనాడ్ ఎంపీ సీటును ఆయన వదులుకోనున్నారు. రాయ్‌బరేలీ ఎంపీగా ఆయన కొనసాగనున్నారు. ఈ మేరకు ఏఐసీసీ భేటీలో ఈ అంశంపై చర్చ జరిగింది. రాహుల్‌గాంధీ వయనాడ్‌ను వదులుకుంటారని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ప్రకటించారు. దీంతో వయనాడ్‌లో జరగనున్న ఉప ఎన్నికలో పోటీ చేసేందుకు ఆయన సోదరి, కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీకి ఛాన్స్ దక్కింది. ప్రత్యక్ష రాజకీయాల్లో పోటీ చేయడం ఆమెకు ఇదే తొలిసారి. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ.. రాయ్‌బరేలీ కాంగ్రెస్ కంచుకోటగా పేరొందింది. అక్కడి ప్రజలు గాంధీ కుటుంబంపై ఎంతో అభిమానం చూపుతున్నారు. అందుకే ఆ స్థానాన్నే రాహుల్ ఎంచుకోవాలని పార్టీ నిర్ణయించింది. ఇది కాంగ్రెస్ పార్టీకి మేలు చేస్తుందని భావిస్తున్నాం. వయనాడ్ ప్రజలకు కూడా కాంగ్రెస్‌పై ఎనలేని అభిమానం చూపుతున్నారు. వారి కోసం ప్రియాంకను బరిలోకి దింపుతున్నాం' అని ఖర్గే వెల్లడించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ భావోద్వేగానికి గురయ్యారు. 'నా పోరాటానికి వయనాడ్ ప్రజలు ఎంతో మద్దతిచ్చారు. ఆ స్థానాన్ని వదులుకోవడానికి ఎంతో మదనపడ్డా. అక్కడి ప్రజలతో నా బంధం కొనసాగుతూనే ఉంటుంది. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటాం. ప్రియాంక వయనాడ్ ఉత్తమ ప్రతినిధి కాబోతుందని నమ్ముతున్నా అని రాహుల్ పేర్కొన్నారు. నేను మహిళనైనా వయనాడ్ నుంచి పోరాడగలను. రాహుల్ అక్కడ లేరనే భావనను వయనాడ్ ప్రజలకు కలగనివ్వను' అని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు.

## ప్రశాంతంగా బక్రీద్ ప్రార్థనలు

మొదటి పేజీ తరువాయి..

ప్రాంతాల్లో గోవుల తరలింపును ఒక వర్గం యువకులు అడ్డుకొని ఆందోళన చేశారు. గోవులను తరలిస్తున్న వ్యక్తులపై పోలీసులు కేసులు పెట్టడం లేదంటూ విశ్వహిందూపరిషత్, బజరంగ్‌దళ్ నేతలు సైతం ఆరోపించారు. అయితే నగరానికి సంబంధించి ఇలాంటి గొడవలు చోటు చేసుకోకుండా గో భక్త ఉత్సవ సేవా సమితి అధ్యక్షుడు గణెళిష్ యాదవ్ ఓ కొత్త నిర్ణయం తీసుకున్నారు. ఇరువర్గాలు గొడవ పడకుండా చూసే ప్రయత్నంలో భాగంగా ఆయన పాతబస్తీలోని సున్నితమైన ప్రాంతాల్లో పర్యటించారు. గో వధ కోసం జరుగుతున్న అమ్మకాలను గమనించి తానే గోవులను కొనే ప్రయత్నం చేశారు. పాతబస్తీలో ఉన్న గోవులను రక్షించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అయిన తెలిపారు. పాతబస్తిలో ఉన్న 15 ఎద్దులు, రెండు ఆవులను గణెళిష్ యాదవ్ కొనుగోలు చేశారు. ఒక్కొక్క ఆవును రూ.35 వేలకు కొనుగోలు చేశారు. గణెళిష్ యాదవ్ చేసిన పనిని హిందూ సంఘం నేతలు అభినందించారు. బక్రీద్ రోజు గోవుల విక్రయాలు జరగకుండా.. గోవులను విక్రయిస్తున్న వారి నుండే వాటిని కొనుక్కొని తమ ప్రాంతానికి తరలించే ప్రయత్నం చేయాలని అయిన పిలుపునిచ్చారు. ఇలా చేస్తే గోవధ జరగకుండా ఉండేందుకు ఆస్కారం ఉంది అని ఆయన తెలిపారు. ఇప్పటివరకు గోవుల తరలింపుకు సంబంధించి పోలీసులు 100కు పైగా కేసులు నమోదు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 200 చెక్ పోస్టులు పెట్టి గోవుల తరలింపును అడ్డుకుంటున్నారు.బక్రీద్ పండుగ రోజు హిందూ సంఘాలు కొత్త నిర్ణయం తీసుకున్నాయి.

## పోలవరంను సర్వనాశనం చేసిన జగన్

- రాజకీయాల్లో ఉండదగిన వ్యక్తి కాదు
- కలల ప్రాజెక్టును పూర్తిగా దెబ్బతీసారు
- వేలకోట్లు వృధా చేసిన నాటి పాలకుడు
- గట్టిగా కష్టపడితే మరో నాలుగేళ్లు పడుతుంది
- పోలవరంపై అధికారులతో సమీక్షించిన చంద్రబాబు



**పోలవరం,జూన్17:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు అనేక సంక్షోభాలను ఎదుర్కొందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు కోసం తాను పడిన కష్టాన్ని జగన్ బూడిదలో పోసిన పన్నీరు చేశారని మండిపడ్డారు. ఈ ప్రాజెక్టుకు ఎలాంటి ఆటంకాలు రాకూడదనే ఉద్దేశంతో తెలంగాణలోని ఏడు మండలాలను ఏపీలో విలీనం చేసేలా ఆనాడు కేంద్రాన్ని ఒప్పించాను. ప్రాజెక్టు మొదలు పెట్టిన దగ్గర నుంచి ఎన్నో సంక్షోభాలు ఎదురయ్యాయి. జాతీయ ప్రాజెక్టుగా విభజన చట్టంలో చేర్చడంతో తెదేపా హయాంలోనే 72 శాతం ప్రాజెక్టును పూర్తి చేశాం.15 లక్షల క్యూసెక్కులు స్పిల్ వేపై డిశ్చార్జ్ అవుతాయని అన్నారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన తొలిసారిగా పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. అధికారులతో సమీక్ష నిర్వహించారు. స్పిల్‌వే, కాఫర్ డ్యామ్, డయాఫ్రమ్ వాల్ పనుల పురోగతి వివరాలను జలవనరుల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత మీడియాతో చంద్రబాబు మాట్లాడారు. రాజకీయాల్లో ఉండదగని వ్యక్తి వచ్చి రాష్ట్రానికి శాపంగా మారారు. వైకాపా ప్రభుత్వం రాగానే రివర్స్ టెండరింగ్ చేపట్టారు. ఏజెన్సీతోపాటు సిబ్బందినీ మార్చారు. డయాఫ్రమ్ వాల్‌ను గత ప్రభుత్వం కాపాడుకోలేదు. పోలవరం విషయంలో జగన్ క్షమించరాని తప్పులు చేశారు. ఈ ప్రాజెక్టుపై నేను వందసార్లు సమీక్షించా.. 30 సార్లు సందర్శించా. రూ.446 కోట్లతో మరమ్మతులు చేసినా బాగవుతుందనే పరిస్థితి లేదు. సమాంతరంగా డయాఫ్రమ్ వాల్ కడితే రూ.990 కోట్లు ఖర్చవుతుంది. గతంలో ప్రాజెక్టు నిర్మాణం కొనసాగి ఉంటే 2020 చివరినాటికి పూర్తయ్యేది. పోలవరం పూర్తికి నాలుగు సీజన్లు కావాలని అధికారులు చెబుతున్నారు. అన్నీ సవ్యంగా జరిగితేనే నాలుగేళు పడుతుందని అధికారులు అంటున్నారని అన్నారు. ఎలాంటి వ్యక్తి రాజకీయాల్లో ఉండకూడదో ఇదొక కేస్ స్టడీ. రూ.వేల కోట్ల ప్రజాధనం వృథా అయ్యింది. అప్పుడే ప్రాజెక్టు చేపడితే తక్కువ ఖర్చుతో పూర్తయ్యేది. ప్రస్తుతం ప్రాజెక్టు వ్యయం పెరిగింది. నష్టం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి. ఏజెన్సీని మార్చవద్దని కేంద్రం రాష్ట్రానికి చెప్పింది. అలా మార్చితే ప్రాజెక్టుకు జవాబుదారీ తనం ఉండదని చెప్పారు. ఏజెన్సీలను మార్చడమే ప్రాజెక్టు ఆలస్యానికి కారణం. దీనికి బాధ్యత ఎవరు తీసుకుంటారు?. ప్రజలనే కాదు, మీడియాను, ప్రతిపక్ష నేతగా నన్ను కూడా ఇక్కడికి రానీయలేదు. ప్రస్తుతం ప్రాజెక్టు అంతా క్లిష్టంగా మారిపోయింది. ఈ చిక్కుముడులు అన్నీ విప్పే ప్రయత్నం చేస్తున్నాం. ఈ ప్రాజెక్టు ద్వారా నదులు అనుసంధానం చేసి రాష్ట్రంలోని ప్రతీ ఎకరాకు నీరు ఇవ్వాలని కలలు కన్నా. రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికి చెందిన ప్రాజెక్టు ఇదని చంద్రబాబు అన్నారు. ఇక డ్యామ్ ఎత్తు 45.72 మీటర్ల డ్యాం ఎత్తు ఉంటే 194 టీఎంసీల నీరు నిల్వ ఉంటుందని, ఆ ఎత్తును తగ్గించడానికి ప్రయత్నించారని చంద్రబాబు అన్నారు. స్పిల్ వే ద్వారా 50 లక్షల క్యూసెక్కుల నీరు వెళ్లేలా డిజైన్ చేశామని, చైనాలో త్రీ గార్జియస్ ప్రాజెక్టు ద్వారా మాత్రమే అంత ఎక్కువ వాటర్ డిశ్చార్జి అవుతోందని పేర్కొన్నారు.

రాజకీయాల్లో ఉండ తగని వ్యక్తి రాజకీయాల్లోకి వస్తే ఇలాగే జరుగుతుందని మాజీ సీఎం జగన్‌పై సీఎం చంద్రబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. 'ఆయన రావడం తప్పు కాదు. క్షమించరాని నేరం. అప్పటి నా కష్టాన్ని బూడిదలో పోసిన పన్నీరు చేశారు. వైసీపీ ప్రభుత్వం రావడమే రివర్స్ టెండరింగ్ అన్నారు. అధికారంలోకి వచ్చిన ఐదు రోజుల్లోనే కాంట్రాక్టు ఏజెన్సీని మార్చేశారు. 2020 వరదల్లో డయాఫ్రం వాల్ 35 శాతం పాడయ్యింది. రూ.480 కోట్లతో అత్యవసరంగా నిర్మిస్తే దానిని అలా చేశారు' అని వివరించారు. పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్ దెబ్బతిన్నదని సీఎం చంద్రబాబు వివరించారు. కొంతమేర కాపర్ డ్యాం కట్టకపోవడంతో వరద తాకిడికి డయాఫ్రం వాల్ దెబ్బతిందని వివరించారు. దెబ్బతిన్న దానికి సమాంతరంగా మరోటి నిర్మిస్తే రూ.447 కోట్లు వ్యయం అవుతుందని, మొత్తం అంతా కట్టాలంటే రూ.990 కోట్లు అవుతుందని చెప్పారు. రెండు కాపర్ డ్యామ్‌లను రూ.550 కోట్లతో నిర్మించారని పేర్కొన్నారు. రూ.2 వేల కోట్లు కాపర్ డ్యాం గ్యాప్ నిర్మాణానికి అవుతుందని, ఇప్పుడు ప్రాజెక్టు పూర్తి కావాలంటే 4 ఏళ్ల సమయం పడుతుందని చెబుతున్నారని తెలిపారు. కాపర్ డ్యాం సీపేజీలు ఉన్నాయి.. వరదలు వస్తే మరింత నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంత నష్టం చేయాలో అంత నష్టం ప్రాజెక్టుకు చేకూర్చారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీటి ప్రాజెక్టుల కోసం ఏడాదికి సరాసరిన రూ.13,683 కోట్లు ఖర్చు చేశామని, పోలవరం ప్రాజెక్టులో ఎలాంటి రహస్యాలు లేవు.. కేస్ స్టడీగా అందరికీ తెలియాలి చంద్రబాబు వివరించారు. ప్రాజెక్టు పూర్తిగా అస్తవ్యస్తమైందని, ప్రాజెక్టు కొట్టుకుపోతే ఇక రివర్స్ టెండరింగ్ ఏమిటీ? అని చంద్రబాబు ప్రశ్నించారు. కాపర్ డ్యాం గ్యాప్‌లు నింపే సమయంలోనే కాంట్రాక్టర్‌ను మార్చేశారని, పోలవరం ప్రాజెక్టు గురించి ఏమీ తెలియకపోవడం అతని ఇజం, మూర్ఖత్వం అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ సరిగ్గా అమలు చేయకుండా ప్రాజెక్టుని మరింత క్లిష్టంగా మార్చారని మండిపడ్డారు. మొత్తంగా పోలవరం ప్రాజెక్టుకి సంబంధించి చాలా సమస్యలు ఉన్నాయని, వాటన్నింటిని పరిష్కరించాల్సిన అవసరం ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు. జగన్ రాజకీయాల్లో ఉండదగిన వ్యక్తి కాదని, అందుకే అతడికి ఈ పరిస్థితి వచ్చిందని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు.




## ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం

### త్వరలోనే జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తాం

### మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



**హైదరాబాద్, జూన్17 (క్విక్ టుడే):** బీఆర్ఎస్ హయాంలో అస్తవ్యస్థమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. 12 ఏళ్ల తర్వాత గ్రూప్ 1 పరీక్షను తామే నిర్వహించామని చెప్పారు. త్వరలోనే జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తామని చెప్పారు. పింఛన్ల పెంపులో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. ఏపీ సీఎం చంద్రబాబును ఆదర్శంగా తీసుకోవాలన్న మాజీ మంత్రి హరీశ్ వ్యాఖ్యలకు కౌంటర్ వేశారు. హరీశ్ రావు చంద్రబాబును ఉదాహరణగా తీసుకున్నారంటే ఆయన పరిస్థితి ఏంటో అర్థమవుతుందని విమర్శించారు. తాము తెలంగాణ ప్రజలు ఆలోచనలను అమలు చేస్తాం కానీ.. ఏపీ ఆలోచనలు కాదన్నారు. తాము చెప్పిన ప్రతి మాటకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. ఆశ వర్కర్ల గురించి మాట్లాడే హక్కు హరీష్ కు లేదన్నారు. వాళ్ల హయాంలో ఆశా వర్కర్స్ ను గుర్రాల తో తొక్కించారని విమర్శించారు. త్వరలోనే ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పారు. పెద్దపల్లిలో జరిగిన ఘటనపై విచారణ జరుగుతుందన్నారు శ్రీధర్ బాబు. ఘటన జరగడం దురదృష్టకరమని.. శాంతి భద్రత విషయంలో తమ ప్రభుత్వం సీరియస్ గా ఉందన్నారు. మెదక్‌లో జరిగిన మతఘర్షణల విషయంలో సీరియస్ గా ఉన్నాం.. ఘటన వెనక ఎవరి హస్తం ఉన్నా ఉక్కు పాదంతో అణిచివేస్తామని చెప్పారు.



## ఆరు గారెంటీలు వెంటనే అమలు చేయాలి

### ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి జూన్ 17. (క్విక్ టుడే ) :** ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలైనా 6 గ్యారంటీలు వెంటనే అమలు చేయాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి అన్నారు. సోమవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వ నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి అధ్యక్షతన దొడ్డి కొమరయ్య భవనంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు బస్సు గ్యాస్ వరకే పరిమితిని కాకుండా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేసి తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కోరారు. ప్రజలకు అవసరమైన విద్యా వైద్యం ఉచితంగా అందించుటకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో ప్రైమరీ హెల్త్ సెంటర్లు జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో సమగ్రంగా సర్వేలు నిర్వహించి ప్రజలు ఎదుర్కొంటున్న వైద్య సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడానికి కార్యక్రమం రూపొందించినట్లు తెలియజేశారు. ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించి దోషులను శిక్షించాలని తెలియజేశారు. ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ సహాయ కార్యదర్శి భూతం అరుణకుమారి జనబోయిన నాగమణి పాతూరి గోవర్ధన కారంపూడి ధనలక్ష్మి జిల్లా కమిటీ సభ్యురాలు గోలి వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నకు ఘన సన్మానం




**నల్లగొండ జిల్లా ప్రతినిధి. జూన్ 17. (క్విక్ టుడే) :** నల్లగొండ జిల్లా కేంద్రంలోని రత్నా ఫంక్షనల్ (బోయవాడ) నల్లగొండలో పీఆర్టీయూ తెలంగాణ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షంలో స్థానిక పట్టబద్రుల ఎమ్మెల్స్ (ఎమ్మెల్సీ) గా ఎన్నికైన తీన్మార్ మల్లన్న ని పి ఆర్ టి యు తెలగాణ అధ్యక్షులు గార్ల పాటి ఉమాకర్ రెడ్డి అధ్యక్షతన ఆత్మీయ సన్మాన అభినందన సభా కార్యక్రమం నిర్వహించారు– ఇట్టి కారక్రమానికి ముఖ అతిథిగా సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి హాజరై తీన్మార్ మల్లన్న వ్యక్తిత్వన్ని ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధతను, అతని ప్రశ్నించే తత్వాన్ని కొన్ని ఆడి ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ నా గెలుపుకు ఎల్లవేళలా సహకరించి, మద్దతు తెలిపి ప్రచారం చేసినందుకు పీఆర్టీయూ తెలంగాణ సంఘానికి ఎల్లప్పుడూ తమ మద్దతు ఉంటుందని, ఉపాధ్యాయ సమస్యలనుల పరిష్కారంలో తనవంతు బాధ్యత నిర్వహిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్వతి సత్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతారెడ్డి, గౌరవాధ్యక్షులు చంద్రశేఖర రావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కందిమళ్ళ క్రిష్ణారెడ్డి, అధ్యక్షులు బాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొడదల శంకర్, 33 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముస్లిం మత గురువులను సన్మానించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. జూన్ 17. (క్విక్ టుడే ) :** నల్గొండ జిల్లా కేంద్రంలోని దారుల్ ఉలూమ్ మదర్స లో జమ అయితే ఉల్మాయేహింద్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా ఎహెసాన్ ఉద్దీన్ కాస్మి ని మర్యాదపూర్వకంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కలిసి శాలువా తో సన్మానించి వారి ఆశీర్వాదాన్ని తీసుకున్నారు అనంతరం తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ నా గెలుపు కొరకు కష్టపడినందుకు ధన్యవాదాలు తెలిపారు అనంతరం ముస్లిం మత గురువు యాసిర్ మౌలానా గారిని మర్యాదపూర్వకంగా కలిసి బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం యాసిర్ మౌలానా తీన్మార్ మల్లన్నకు ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసి మొదటిసారి నల్గొండకు విచ్చేసి నందున శాలువా బొకేలతో సన్మానం చేసి అభినందనలు తెలియపరిచారు..

## త్యాగనిరతికి ప్రతీక బక్రీద్

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి క్విక్ టుడే న్యూస్ :** ముస్లిం సోదరులకు, భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలకు బక్రీద్ పండుగ పురస్కరించుకుని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శుభాకాంక్షలు తెలిపారు. భూపాలపల్లి బాంబులగడ్డ(సీఆర్ నగర్) ఈద్గా తో పాటు గణపురం మండలం చెల్పూర్ లోని ఈద్గాలల్లో ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించిన బక్రీద్ వేడుకలల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దైవాజ్ఞను అనుసరించి సమాజ హితం కోరి ప్రతీ ఒక్కరూ నిస్వార్థ సేవలను అందించాలనే సందేశం బక్రీద్ మనకు అందిస్తుందన్నారు. అనంతరం భూపాలపల్లి టౌన్ లో ఎమ్మెల్యే జీఎస్సార్ స్వయంగా పలువురు ముస్లిం సోదరుల ఇళ్లకు వెళ్లి షీర్ ఖుర్మా(సేమియాలు) రుచి చూసి, బాగుందని కితాబిచ్చారు.

## ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి రివ్యూ మీటింగ్



**చెన్నూర్, జూన్ 17. క్విక్ టుడే న్యూస్ :** చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి సోమవారం చెన్నూర్ మున్సిపల్ కమిషనర్,విద్యుత్ అధికారుల తో మరియు అటవీ అధికారుల తో సమావేశం నిర్వహించడం జరిగింది. చెన్నూర్ పట్టణంలో ఉన్న సమస్యల గురించి డ్రైనేజీ మరియు తాగు నీరు గురించి మరియు అప్రకటిత విద్యుత్ కోతల గురించి సమస్యల గురించి విద్యుత్ అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. అలానే గ్రామాలలో అటవీ అధికారులతో పోడు భూముల సమస్య గురించి మరియు అటవీ అనుమతులు రాక కొన్ని రోడ్ల పనులు నిలిచిపోయినవి దాని గురించి స్థానిక ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి గారు అధికారులతో కూడా రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది. అలాగే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చుడాలని ఏ ఏరియాలో వాటర్ ప్రాబ్లెమ్ ఉందో అక్కడ త్వరగా ప్రాబ్లమ్స్ సాల్వ్ చేయాలని అధికారులు ఆదేశించారు.

# శిథిలావస్థలో మూక మామిడి ప్రాజెక్టు

### అభివృద్ధికి నిధులు విడుదల చేయండి

### సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు కేవీ రంగా కిరణ్ విజ్ఞప్తి

### బిజెపి ఆధ్వర్యంలో మూక మామిడి ప్రాజెక్టు సందర్శన



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జూన్ 17(క్విక్ టుడే):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలంలోని మూక మామిడి ప్రాజెక్టును సోమవారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగిందని జిల్లా అధ్యక్షుడు కె.విరంగా కిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు సుమారు 45 సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వం నిర్మించడం జరిగిందని పేర్కొన్నారు. కానీ గత అనేక సంవత్సరాలుగా ఈ ప్రాజెక్టు బాగోగులు ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని చెప్పారు. మూకమామిడి గ్రామస్తులు బిజెపి కార్యకర్తలు తన దృష్టికి తీసుకురాగా ప్రాజెక్టును సందర్శించి పూర్తిగా పరిశీలించడం జరిగిందని వివరించారు. సుమారు 45 సంవత్సరాల క్రితం 160 మిలియన్ క్యూబిక్ ఫీట్ సామర్థ్యంతో అప్పటి ప్రభుత్వం ఈ మూక మామిడి ప్రాజెక్టు నిర్మించిందని ఈ ప్రాజెక్టు కింద సుమారు పది గిరిజన గ్రామాలకు వ్యవసాయ అవసరాలు తీరతాయని అన్నారు. ప్రాజెక్టు సుమారు 378 ఎకరాల్లో విస్తరించి ఉందని ఇది వర్షాధారిత ప్రాజెక్ట్ అని తెలిపారు. మూకమామిడి ప్రాజెక్టు పూర్తిగా నిండితే అలుగుద్వారా సుమారు 15,570 క్యూసెక్కుల నీరు వెళుతుందని ప్రాజెక్టు కుడి ఎడమ కాలువల ద్వారా గిరిజన ప్రాంతాలైన 10 గ్రామాలకు నీరు అందుతుందని అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 3260 ఎకరాల సాగు జరుగుతుందని దానిలో 13 నుంచి 1400 ఎకరాలు వరి సాగు మిగిలిన సుమారు 1800 ఎకరాలు పల్లి బొబ్బర పంటలు పండుతాయి అని అన్నారు. ఈ ప్రాజెక్టు బాగోవుల కోసం గత ప్రభుత్వం 2019 వ సంవత్సరంలో సుమారు 9 కోట్ల చిల్లర మంజూరు చేసిందని దానిలో 6 కోట్లు పనులు పూర్తయ్యాయని అన్నారు. ఇంకొక మూడు కోట్ల పనులు చేయాల్సి ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా ఈ ప్రాజెక్టు నుంచి కుడి ఎడమ కాలువకు నీరు పోయే మార్గం దగ్గర గేట్లకు సంబంధించిన మిషనరీస్ మొత్తం శిథిలావస్థలో ఉన్నాయని అందువలన ప్రాజెక్టులోని నీరు మొత్తం అవసరం ఉన్న లేకున్నా ఈ రెండు కాలువల ద్వారా నీరు ఎప్పుడు బయటకు పోతుందని తద్వారా రైతులకు అవసరం ఉన్నప్పుడు నీరు ఉండటంలేదన్నారు. ప్రాజెక్టు కట్టినప్పటి నుండి పైనున్న వాగుల ద్వారా నీరుతో పాటు ఈ ప్రాజెక్టులోకి మట్టి కూడా భారీ ఎత్తున చేరుకుంటుందని అన్నారు. సుమారు ప్రాజెక్టులో రెండున్నర లక్షల క్యూబిక్ మీటర్లు పూడిక తీయాల్సిన అవసరం ఉందని తెలిపారు. అనేక సమస్యల వల్ల పేరుకే ప్రాజెక్టుగా ఉందన్నారు. ఇరిగేషన్ శాఖ వారు రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ ప్రాజెక్టులో కనీసం రెండు లక్షల క్యూబిక్ మీటర్లు మట్టిని తొలగిస్తే ప్రాజెక్టు ఎప్పుడు నిండుగా ఉంటుందని తద్వారా ఈ ప్రాజెక్టు దిగువన ఉన్న సుమారు 10 గిరిజన గ్రామాలలో వ్యవసాయ అవసరాలు తీరుతాయని అన్నారు. అదేవిధంగా ఈ ప్రాజెక్టులో కట్టిన వంతెన పిల్లర్స్ సేఫ్టీ పైపులు మొత్తం కూడా శిథిలావస్థకు చేరుకుంటున్నాయని భవిష్యత్తులో ఇవి కూలిపోయే ప్రమాదం ఉందని కనుక తక్షణమే ప్రభుత్వం స్పందించి అధికారులతో నివేదికలు తెప్పించుకొని ఈ మూక మామిడి ప్రాజెక్టుకు అవసరం ఉన్న అన్ని పనులు చేయవలసిందిగా బిజెపి పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ ప్రాజెక్టు మొత్తం కూడా అడవిలో ఉండడంవల్ల పాల్వంచలోని కిన్నెరసాని ప్రాజెక్టు లాగా పర్యాటక ప్రాంతం చేస్తే బాగుంటుందని గతంలో కూడా స్థానిక అధికారులు సుమారు 20 కోట్లతో కూడిన ప్రతిపాదనలు గత ప్రభుత్వాలకు నివేదించడం జరిగిందని అయినా సరే గత ప్రభుత్వాలు ప్రస్తుత ప్రభుత్వం ఆలోచన చేయడం లేదని అన్నారు. ప్రాజెక్టు పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందాలంటే తక్షణమే ప్రభుత్వం 50 కోట్ల రూపాయలు మంజూరు చేసి ఈ మూక మామిడి ప్రాజెక్టుని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి





చేస్తున్నామని తెలిపారు. మూక మామిడి ప్రాజెక్టు పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందితే స్థానిక గిరిజన గ్రామాలు గిరిజనులు ఆర్థికంగా కూడా అభివృద్ధి చెందుతారని అన్నారు. ప్రాజెక్టుకు అవసరమైన పనులకు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అవసరమైతే నిధులు విడుదల చేసేదాకా బిజెపి పార్టీ తరఫున పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. రానున్న రెండు మూడు రోజుల్లో ఇరిగేషన్ పర్యాటక శాఖ వారికి బిజెపి పార్టీ తరఫున సమస్యను మొత్తం కూడా వారి దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. అదేవిధంగా అలుగు తూము ప్రాజెక్టులో ఉన్న వంతెన మరమ్మత్తుల కోసం సంబంధిత జిల్లా రాష్ట్ర అధికారులకు సంబంధిత మంత్రులకు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయనున్నామని వివరించారు. భవిష్యత్తులో మూక మామిడికి సంబంధించిన అభివృద్ధి పర్యాటక పనులకు ఈ పాలకులు పూనుకోకపోతే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలను కలుపుకొని భారీ ఉద్యమాలు చేస్తామని కె.వి.రంగా కిరణ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపాముల ఐలయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బిజ్జంశ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కేశగాని శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు, చుంచుపల్లి మండల అధ్యక్షులు రాయుడు నాగేశ్వరరావు, సుజాతనగర్ మండల అధ్యక్షులు భూక్య రాజేష్, పాల్వంచ మండల అధ్యక్షులు పోలోజు క్రాంతి, పాల్వంచ పట్టణ అధ్యక్షులు రాపాక రమేష్, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు కటికల రంజిత్, ములకలపల్లి మండల ప్రధాన కార్యదర్శిలు గుగులోత్ శంకర్, శనగపాటి సీతారాములు, పాల్వంచ పట్టణ ప్రధాన కార్యదర్శి మాదారపు లక్ష్మణ్, నరేందర్, కమురుద్దీన్, తోట వెంకటేశ్వర్లు, పొన్నూరు భాను తేజ, పూణెం నవీన్, వట్టెం వంశీ, అనంతుల విజయ్, రింగు పవన్, జరుపుల శివ, ఎర్రం శెట్టి శివ, జాటోత్ రవి తదితరులు పాల్గొన్నారు.

# చేనేత సహకార సంఘాల ఎన్నికలు వెంటనే నిర్వహించాలి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. జూన్ 17. (క్విక్ టుడే ) :** రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రాష్ట్రంలో ఉన్న అన్ని చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వనం శాంతి కుమార్ గంజి మురళీధర్ డిమాండ్ చేశారు. సోమవారం దొడ్డి కొమరయ్య భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మనదేశంలో వ్యవసాయం తర్వాత ఎక్కువ మందికి ఉపాధి చూపిస్తున్న చేనేత రంగాన్ని కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం కొత్త పథకాలు ప్రకటించకపోగా కాస్తో కూస్తో చేనేతకు ఉపయోగపడే హ్యాండ్లూమ్ బోర్డును, పవర్లూమ్ బోర్డ్ ను, మహాత్మా గాంధీ బున్కర్ యోజన పథకాన్ని రద్దు చేసిందని ఆరోపించారు. చేనేత వస్త్రాలపై రంగులు రసాయనాలు నూలు కొనుగోలు చేయడానికి జీఎస్టీ విధించి మరింత ఇబ్బందులకు గురిచేసిందని ఆరోపించారు. 2013 ఫిబ్రవరిలో జరిగిన సహకార సంఘాల ఎన్నికలు ఐదు సంవత్సరాల కాలపరిమితి ముగిసిన ఆరు నెలలకు ఒకసారి పర్సనల్ ఇన్చార్జిల నియమించి పొడిగించడం పొడిగించుకుంటూ ఇప్పటికి 9 సార్లు పొడిగించడం వలన సహకార సంఘాలు నిర్వీర్యమైపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎలాంటి షరతులు లేకుండా అన్ని సంఘాలకు సహకార ఎన్నికల నిర్వహించి బడ్జెట్లో నిధులు కేటాయించి సంఘాల బలవపేతానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సహకార సంఘాల మరియు మాస్టర్ వీవర్స్ దగ్గర కోట్లాది రూపాయల విలువ కలిగిన వస్త్రాలు నిలువలు పేరుకపోయాయని మగ్గాలు నడపలేక చేనేత కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. చేనేత రంగ అభివృద్ధికి బడ్జెట్లో 2000 కోట్లు నిధులు కేటాయించి ఖర్చు చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య చేనేత కార్మిక సంఘం నాయకులు రాపోలు రాములు ,రాపోలు వెంకన్న కర్నాటి శ్రీరంగం గడ్డం దశరథ వాలిగొండ మధు బొల్లు రవీంద్ర కుమార్,శివ, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

### వైద్య చికిత్సకు రూ.5 వేల ఆర్థిక సాయం అందించిన అచ్చ నవీన్

**పినపాక జూన్ 17, క్విక్ టు డే న్యూస్ :** పినపాక మండలం గోపాలరావుపేట గ్రామానికి చెందిన పురిటి మహేష్ రాత్రి వేల బైక్ పై ఇంటికి వస్తుండగా తోగ్గూడెం గ్రామ శివారులో రోడ్డుపై అడ్డు గా ఉన్న పశువులు ఎదురు రావడంతో వాటిని తప్పించబోయి ఢీకొని క్రింద పడిపోవడంతో తీవ్ర గాయాల పాలై లేవు లేని స్థితిలో ఉండడంతో స్థానికులు గమనించి వెంటనే క్షతగాత్రుని భద్రాచలం హాస్పిటల్ కి తరలించారు. ఈ సందర్భంగా వైద్యులు వెంటనే ఆసుపత్రిలో చేర్పించి చికిత్స ప్రారంభించారు. అయితే పురిటి మహేష్ పేద కుటుంబం కావడంతో మెరుగైన వైద్యం చేయించుకోవడంలో చేతిలో చేతిలో చిల్లిగవ్వ లేక మానసికంగా బాధపడుతున్న ఆ కుటుంబ సభ్యుల పరిస్థితి తెలుసుకున్న యువజన కాంగ్రెస్ రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ అచ్చా నవీన్ వెంటనే స్పందించి రూ.ఐదు వేల ఆర్థిక సాయంగా అందించారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు జలగం కనకయ్య, పసల రాము,కొంపెల్లి నాగయ్య,వడ్డె వినోద్, చింతల వెంకన్న, మార్త మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండను నందనవనంగా తీర్చిదిద్దుతా

## రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





**నల్లగొండ జిల్లా ప్రతినిధి. జూన్ 17. (క్విక్ టుడే ) :** నల్గొండ పట్టణాన్ని అన్ని రకాలుగా తీర్చి దిద్దడంతో పాటు ఉదయ సముద్రాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం అయన బక్రీద్ సందర్భంగా మునుగోడు రోడ్డు లో ఉన్న ఈద్గా లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల లో పాల్గొన్న అనంతరం పానగల్ ఫ్లై ఓవర్ సర్వీస్ రహదారిలో 5 కోట్ల రూపాయల వ్యయంతో చేప ట్టిన భూగర్భ డ్రైనేజీ పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అధికారులు ,కాంట్రాక్టర్ కు పలు సూచనలు చేశారు.
మ్యాన్ హెూల్స్ వద్ద క్యూరింగ్ బాగా చేయా లని, పట్టణానికి డ్రైనేజీ సమస్య లేకుండా, శాశ్వత పరిష్కారం ఉండే లా పనులు చేపట్టాలని ఆదేశించారు. గత ప్రభుత్వంలో డ్రైనేజీ లైన్ తీయకుండా హడావుడిగా పనులు పూర్తి చేశారని. ఈ డ్రైనేజీ పనులు చేయకపోవడం వల్ల పానగల్ ఫ్లైఓవర్ వద్ద ఇబ్బందులు తలెత్తాయన్న ఉద్దేశంతో తక్షణమే రూ. 5.5కోట్లు మంజూరు చేయించి భూగర్భ డ్రైనేజీ పనులను పూర్తి చేయిస్తున్నామని పేర్కొన్నారు. పట్టణం లో ఎంత వర్షం వచ్చినా చుక్క నీరు నిలవకుండా చేస్తున్నామని, జాతీయ రహదారిని పట్టణంలో నుండి తీసుకెళ్లడం ద్వారా రామాలయం, చర్చి, ఆంజనేయస్వామి గుడి, కబరస్తాన్, దేవరకొండ రోడ్ లోని షాపులు వంటివి కోల్పోతున్నాయని, పట్టణం నుండి జాతీయ రహదారి వెళ్లకుండా నల్లగొండ పట్టణం బయట నుండి రూ. 700 కోట్ల వ్యయంతో రింగ్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. పట్టణంలోకి హెవీ వాహనాలు ఏవి రాకుండా ఔటర్ రింగ్ రోడ్డు పైనుం చి వెళ్లేలా పనులు ప్రారంభించ బోతున్నామని, అందులో భాగంగా నే పానగల్లు వద్ద ఛాయా సోమే శ్వరాలయం సమీపంలో ఇందిరా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఇందిరాగాంధీ చౌరస్తాను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని వివరించారు. ఉదయ సముద్రాన్ని టూరిజం స్పాటుగా అభివృద్ధి చేస్తామని,



చ%శీ%దనపల్లి వద్ద ఉన్న డంపింగ్ యార్డ్ లో ట్రీట్మెంట్ ప్లాంటు ఏర్పాటు చేయబోతున్నామని, దేవరకొండ రోడ్ లో ఉన్న సెయింట్ ఆల్ఫన్సెస్ హైస్కూల్ వద్ద ఎస్కలే టర్ తో కూడిన రోడ్ ఓవర్ బ్రిడ్జిని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తద్వారా సుమారు విద్యార్థిని, విద్యార్థులకు రోడ్డుపై ప్రమాదాలు జరగకుండా నివారిస్తున్నామని, దేవరకొండ రోడ్డులో ఉన్న వైయస్సార్ సర్కిల్ కూడా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. నల్లగొండ అవుటర్ రింగ్ రోడ్డు కింద భూములు, ఇండ్ల స్థలాలు కోల్పోయే వారికి మార్కెట్ రేట్ ప్రకారం పరి హారం అందించడమే కాకుండా, ప్రత్యామ్నాయంగా ఇళ్ల స్థలాల ను కేటాయిస్తామని హామీ ఇచ్చారు. పట్టణంలో ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు చేయడంతోపాటు ప్రమాదాలకు కారణమయ్యే చెట్లను తొలగిస్తున్నామని, మంత్రితో పాటు, పనుల ను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కౌన్సిల ర్లుతదితరులు ఉన్నారు.

## సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు బ్రెస్ట్ స్క్రీనింగ్ క్యాంప్



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జూన్ 17(క్విక్ టుడే) :** సింగరేణి సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ ఆదేశాలమేరకు సింగరేణి సంస్థ ఉద్యోగుల వారి కుటుంబ సభ్యుల సంక్షేమంలో భాగంగా 45 సంవత్సరాల వయస్సు పైబడిన సింగరేణి మహిళా ఉద్యోగులు అర్హత గల ఉద్యోగుల మహిళా కుటుంబ సభ్యుల కోసం సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ హైదరాబాద్ వారిచే ఈనెల 19వ తేదీన ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు కొత్తగూడెంలోని కేసిఓఏ క్లబ్ నందు బ్రెస్ట్ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించబడునని చీఫ్ మెడికల్ ఆఫీసర్ సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ స్క్రీనింగ్ క్యాంపులో పరీక్షలు చేయించదలుచుకున్న సింగరేణి మహిళా ఉద్యోగులు అర్హత గల ఉద్యోగుల మహిళా కుటుంబ సభ్యులు ఈనెల 18 తేదీలోపు సింగరేణి మెయిన్ హాస్పిటల్ లో 3వ నెంబర్ వార్డు నందు పేర్లు నమోదు చేయించుకోవాలని నమోదు చేయబడిన మహిళలకు మాత్రమే ఈ స్క్రీనింగ్ క్యాంప్ లో పరీక్షలు చేయబడునని, ఇట్టి అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఐఎఫ్ టీయూ మణుగూరు ఏరియా నూతన కమిటీ ఏర్పాటు

### అధ్యక్ష, కార్యదర్శులుగా జెల్ల. అశోక్, బొల్లం. మల్సూర్




**పినపాక జూన్ 17, క్విక్ టుడే న్యూస్ :** మణుగూరులోని డివి ఫంక్షన్ హాల్ పెనుగొండ. నాగరాజు నగర్ లో సోమవారం జరిగిన ఐ ఎఫ్ టి యు మణుగూరు ఏరియా మహాసభలో ఐ ఎఫ్ టి యు మణుగూరు ఏరియా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఆర్ మధుసూదన్ రెడ్డి ఒక ప్రకటన తెలిపారు. నూతన కమిటీ అధ్యక్షులుగా జెల్ల. అశోక్, కార్యదర్శిగా బొల్లం. మల్సూర్, సహాయ కార్యదర్శిగా బత్తుల. వెంకటేశ్వర్లు. ఉపాధ్యక్షులుగా వేర్పుల. జానయ్య, కోశాధికారిగా జంపాల. యాకయ్య లతో పాటు మరో 12 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్లు ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి తెలిపారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం



**పినపాక జూన్ 17, క్విక్ టు డే న్యూస్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం లోని పినపాక గ్రామంలో అనారోగ్యంతో తోకల ముతేష్ మరణించడంతో అంత్యక్రియలు తెరవడానికి ఆర్థిక స్తోమత అంతా మాత్రమే ఉండడంతో పినపాక మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిసెల రామనథం ఆ కుటుంబానికి ఆర్థిక సహకారం అందించారు. అనంతరం తోకల ముతేష్ పార్థివ దేహాన్ని సందర్శించి పూలతో నివాళులర్పించారు. అనంతరం ఆ కుటుంబాన్ని ఓదార్చి, ఎటువంటి సహాయం కావాలన్నా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ధైర్యాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో కొండేరు సంపత్ గొట్టుముక్కల స్వతంత్ర రెడ్డి, గట్ల శ్రీనివాసరెడ్డి, ముక్కు వెంకటేశ్వర రెడ్డి, పాల్గొన్నారు.

## రాష్ట్రంలో గాడితప్పిన శాంతిభద్రతలు

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. జూన్ 17. (క్విక్ టుడే) :** రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధత పాలన కారణంగా రాష్ట్రంలో శాంతిభద్రతలు గాడి తప్పయని నల్గొండ పార్లమెంట్ కాంటెస్ట్ అభ్యర్థి పాలకూరి రవిగౌడ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవి గౌడ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన ప్రతిపక్ష నాయకులు కరువయ్యారని రవిగౌడ ఎద్దేవా చేశారు. ప్రజల పక్షాన పోరాడే ప్రతిపక్ష నాయకులు లేనప్పుడు ప్రజలే ప్రతిపక్ష నాయకత్వాన్ని వహించాలని ప్రజలను కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న అలజడులను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజలు ప్రశ్నించాలని నల్గొండ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి పాలకూరి రవి గౌడ ప్రజలను కోరారు. గత ప్రభుత్వ వైఫల్య కారణాల వలన భూ సమస్యల పట్ల ప్రజలు కొట్టుకుకోని ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఇలాంటి కారణాలకు అవగాహన లేనటువంటి పాలకుల విధానాలనే కారణం అని రవిగౌడ ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో హత్యలు, పసిపిల్లలపై హత్యాచారాలు, విచ్చలవిడిగా గాంజనీ వినియోగిస్తూన్న యువకులు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని అలాంటి వారిని కట్టడి చేయడంలో ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుంది అని అన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించడంలో విఫలమైన బీఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీలను ఎండగడుతూ ప్రభుత్వంపై పోరాడాలని ప్రజలకు రవిగౌడ విజ్ఞప్తి చేశారు..



# త్యాగానికి సామరస్యానికి ప్రతీక బక్రీద్

- ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసే కుట్రలను సమిష్టిగా ఎదుర్కొందాం
- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు
- బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన కూనంనేని

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జూన్ 17(క్విక్ టుడే):** త్యాగానికి సామరస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని సోమవారం పట్టణ పరిధిలోని బొడగుట్ట రుద్రంపూర్ ఈద్గా మసీదుల్లో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ముస్లీం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ప్రజాస్వామ్య భారత దేశంలో అన్ని పండుగలకు కులమతాలకతీతంగా జరుపుకోవడం హర్షణీయమన్నారు. రాగద్వేశాలు వీడనాడి ప్రతి ఒక్కరు సామరస్యా భావాలతో కలిసి మెలిసి జీవించాలని తద్వారా సమాజంలో శాంతిని నెలకొల్పాలన్నారు. పేద ధనిక తారాత్యమ లేకుండా పండుగ ఉత్సవాలను అందరూ జరుపుకోవాలని పండుగలు జరుపుకునే స్థితిలో లేని పేదలకు తమవంతు కర్తవ్యంగా తోడ్పాటును అందించి పండుగ వేడుకల్లో భాగస్వామ్యం చేయడం అభినందనీయమన్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్ ముస్లిం మైనార్టీలను దేశద్రోహులుగా ముద్రిస్తూ వెలివేసే కుట్రలకు పాల్పడుతోందన్నారు. కులాలు మతాల మధ్య చిచ్చుపెట్టి పబ్బంగడుపుకునే నీచ రాజకీయాలకు పాల్పడుతోందని ఈ కుయుక్తులను కలిసికట్టుగా తిప్పికొట్టాలని 3.0 మోడీ ప్రభుత్వంతో మరింత ప్రమాదం ఏర్పడబోతున్న పరిస్థితిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా, ముస్లీం మైనార్టీ నాయకులు, పెద్దలు నయిమ్ ఖురేషి, ఫారూఖ్ యజ్దాని, అమీర్, అన్వర్, సాదికుల్లా హుస్సేన్, ఖలీల్, ఖమర్, ఇబ్రహీం, అయూబ్, ఇక్బల్, అబ్దుల్ రబ్, గౌస్, షమీఉల్లా, బషీర్, ఆబిద్, యాసిన్, ఇస్మాయిల్, సిపిఐ జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, ఎండి. యూసుఫ్, జహీర్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.





## గుండాల మండల వ్యాప్తంగా ఘనంగా బక్రీద్ వేడుకలు



**గుండాల, క్విక్ టుడే :** గుండాల మండలంలోని వివిధ గ్రామాలతో పాటు గుండాల మండల కేంద్రంలో బక్రీద్ పండుగ సందర్భంగా గ్రామ సమీపంలోని ఈద్గాలో ప్రత్యేక ఏర్పాటు చేసి ముస్లిం సోదరులు ప్రార్థన నిర్వహించారు ఈ సందర్భంగా రామవరం మాసంపల్లి గంగాపురం నూనెగూడెం, తురకల షాపురం వంగాల అంబాల గ్రామాల నుండి ముస్లిం సోదరులు హాజరై ఈద్గాలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించిన అనంతరం సమాధుల వద్ద వివిధ రకాల పూలతో పాటు గులాబీ పూలతో అలంకరించి ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు అనంతరం ఒకరికి ఒకరు ఆలింగానం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మజీద్ సదర్ షాబుద్దీన్ ఇమామ్ ఫెరోజ్ జిల్లా కోఆప్షన్ ఎండి ఖలీల్ మండల కో ఆప్షన్ ఎండి షర్ఫుద్దీన్ అన్వర్ బురాన్ సిరాజ్ ఖుద్ బోధిన్ అబ్బాస్ యాకూబ్ ఇర్ఫాన్ జలీల్ గౌస్ ఆజాం జహంగీర్ రిజ్వాన్ సఫాన్ ఆన్సర్ ఇస్మాయిల్ నమజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా
# లారీ ఢీకొని వ్యక్తి మృతి

### మృతుతి కుటుంబాన్ని తక్షణమే ఆదుకోవాలి
### బీజేపీ నాయకులు చల్లా నారాయణ రెడ్డి

**భూపాలపల్లి, క్విక్ టుడే న్యూస్ :** ఇసుక అక్రమ రవాణా లారీ ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. పూసుకుపల్లి క్వారీ నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీ ఢీకొనడంతో బీరసాగర్ కు చెందిన జైన మధునయ్య మరణించాడు. స్థానికుల వివరాల ప్రకారం మహాదేవపూర్ మండలం బీరసాగర్ గ్రామానికి చెందిన జైన మధునయ్య ఆదివారం రాత్రి ఉట్లపల్లికి వెళ్లి వేస్తున్న క్రమంలో అక్రమంగా రవాణా చేస్తున్న లారీ ఢీ కొనడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. బాధిత కుటుంబాన్ని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదుకోవాలని బీజేపీ నాయకులు చల్లా నారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు అక్రమంగా సాండ్ మాఫియా జరుగుతుందని, మా ప్రభుత్వం వచ్చాక ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా నిషేధిస్తామని ఉచిత హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకీ వచ్చిందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక అక్రమ రావణాలకు అడ్డాగా మారిందన్నారు. మంథని, కాళేశ్వరం,మహాదేవపూర్,కాటారం ప్రాంతాల ప్రజలను మభ్యపెట్టి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని అన్నారు. మంత్రి తన సొంత నియోజకవర్గంలోని మిత్రులు, బంధువుల కనుసన్నాలలో అధికారులను బెదిరిస్తూ, అక్రమ వ్యవహారం నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఆక్సిడెంట్ లో మరణించిన జైన మధునయ్య కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ., మీ కాంగ్రెస్ ప్రభుత్వం తరుపున మృతుని కుటుంబానికి 20 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని బీజేపీ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ప్రతి రోజూ 500 వందల లారీలలో కనీసం 200 లారీలకు పర్మిషన్ లేకుండా నడిపిస్తున్నారని ఆరోపించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న పిఓ తారక్ మీద చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ మాజీ ఎంపీటీసీ చాగర్ల రవీందర్, కక్కు శ్రీనివాస్, ఐలయ్య యాదవ్, మనోజ్,జనగాం పోశం,రాకేష్, జోగేష్, సుమన్ బీజేపీ నాయకులు ఉన్నారు.

